www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

గురువారం 23 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక : 56 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## టెక్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం

ప్రస్తుతం టెక్ ప్రపంచాన్ని ఏఐ శాసిస్తున్న సంగతి తెలిసిందే. ఏ పనిచేసేందుకు అయినా ఏఐని వినియోగిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పనులకు ఏఐ ఆధారంగా పనిచేసే రోబోటిక్స్ వినియోగిస్తున్నారు.దీంతో ఇప్పటికే లక్షల్లో ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేసింది. ఇక టెక్ దిగ్గజం అమెజాన్ తమ కంపెనీలో ఏకంగా 6లక్షల కార్మిక ఉద్యోగాల్లో రోబోటిక్స్‌నే నియమించుకోవాలని నిర్ణయం తీసుకుందట. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి. వాటి ప్రకారం, అమెజాన్ 2033 నాటికి అమెరికాలో 6లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలను రోబోలతోనే భర్తీ చేయాలని ఆలోచిస్తుంది.

### ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం

# రెండేళ్లలో పూర్తి చేయాలి



- ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలి
- నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలి

హైదరాబాద్

ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు - మిగతా3లో




### బీహార్‌కు పైసలిస్తారు..

## విద్యార్థులకు లేవా?

- మంత్రులకు బండి హెచ్చరిక
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్
- బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది
- కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా?




### టీసీఎస్ బాటలోనే

## వాల్‌మార్ట్

- హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!
- ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం
- వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం



## మహిళలకు శాశ్వత ఉద్యోగం

- తేజస్వీ భారీ హామీ
- తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ‘జీవికా దీదీ’లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం
- ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న ‘జీవికా దీదీ’ పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటాం




## మా నాన్న తర్వాతి సీఎం

- ఆయనే’.. బాంబు పేల్చిన సిద్ధరామయ్య కుమారుడు
- ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం
- అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు

### దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ప్రమాదకర స్థాయికి చేరుకున్న గాలి కాలుష్యం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది






## ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..

- రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది.

# ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం




- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారు
- నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారు
- అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం

రాయదుర్గం (హైదరాబాద్)

సైన్స్, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు హైదరాబాద్ నగరం కేంద్రంగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాయదుర్గం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో గ్లోబల్ ఈవెంట్స్ ఆఫ్ పయనీరింగ్ అండ్ అడ్వాన్సింగ్ క్వెస్ట్ (జియో ప్యాక్) ఆధ్వర్యంలో బయో ఇన్‌స్పైర్డ్ ఫ్రాంటియర్స్-2025 సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. - మిగతా3లో




## తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

హైదరాబాద్

తెలంగాణలో నలుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు బుధవారం (సెప్టెంబర్ 22) ఉత్తర్వులు జారీ చేశారు. ఐఏఎస్ అధికారి ఎం. రఘునందన్ రావుకు కమర్షియల్ టాక్స్ అదనపు బాధ్యతలు అప్పగించారు. దేవాదాయశాఖ డైరెక్టర్‌గా ఎస్ హరీశ్‌కు, గనులశాఖ డైరెక్టర్ భవేష్ మిశ్రాకు ప్రభుత్వం అదనపు బాధ్యతలు - మిగతా2లో

# కుమురం భీం పోరాటం.. ఉద్యమాలకు స్ఫూర్తి



### అమెజాన్‌లో

# రోబోలు

- ఉద్యోగులను తగ్గించుకునే ప్రణాళికలు?
- 6లక్షల మంది ఉద్యోగుల స్థానంలో నియామకం!
- 75 శాతం పనులను ఆటోమేషన్ చేసేందుకు రోబోటిక్స్ బృందం పనిచేస్తోంది

# టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్




అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం నెలకొంది. ఈ ఫీజు పెంపు కారణంగా, వీసా అభ్యర్థులను నియమించుకోవడంలో పలు టెక్ సంస్థలు వెనకడుగు వేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అమెరికాలో ఉద్యోగులుగా నియమించుకోమని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు తెలుస్తోంది. వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. హెచ్-1బీ వీసా నియామక విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. అయితే, కస్టమర్లకు ఉత్తమ సేవ అందించేందుకు, ప్రతిభావంతులను నియమించడంలో కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం వాల్‌మార్ట్‌లో 2,390 హెచ్-1బీ వీసా హోల్డర్లు పని చేస్తున్నారు.

**లక్ష డాలర్ల ఫీజు వారికే!**

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు(దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం నెలరోజుల తర్వాత ఫీజును ఎలా చెల్లించాలో, ఈ ఫీజు నుంచి ఎవరికి మినహాయింపు లభిస్తుందో వివరాలు వెల్లడించింది. అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) సోమవారం ఫీజు పేమెంట్ పోర్టల్‌ను ప్రవేశపెడుతూ ఫీజు చెల్లించినట్లు రసీదు సమర్పించిన దరఖాస్తుదారులు మాత్రమే తదుపరి అడుగులు వేయాలని, అయితే కొందరు స్టూడెంట్ వీసాదారులకు మాత్రం ఫీజు రాయితీ ఉంటుందని తెలిపింది. ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఎల్-1 వీసాలపై ఉన్న ప్రొఫెషనల్స్ తోసహా ప్రస్తుత వీసాదారులు హెచ్-1బీ హోదా కోసం దరఖాస్తు చేసినపుడు లక్ష డాలర్లను చెల్లించవలసిన అవసరం లేదని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. అమెరికా వెలుపల ఉన్న వ్యక్తులు దాఖలు చేసే దరఖాస్తులకు మాత్రం కొత్త ఫీజు వర్తిస్తుందనిగ్రీన్ అండ్ స్పీగెల్‌కు చెందిన డాన్ బెర్గెర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు ఫోర్బ్స్ తెలిపింది. అమెరికాను వీడి ఉండి ప్రస్తుత హెచ్-1బీ వీసాపై దేశంలోకి తిరిగి ప్రవేశించడం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే వారికి కొత్త ఫీజు వర్తిస్తుందని యూఎస్‌సీఐఎస్ తెలిపింది. హోదా మార్పు లేదా స్టే పొడిగింపునకు దరఖాస్తుదారు అర్హుడు కాదని తాము నిర్ధారిస్తే కంపెనీ యజమాని ఫీజును చెల్లించాల్సిన అవసరం ఉంటుందని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది.

**అమెజాన్ టాప్..**

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

**హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోం : టీసీఎస్**

టీసీఎస్ అమెరికాలో తమ ఉద్యోగుల నియామక వ్యూహంపై ఇటీవలే స్పష్టతను ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అక్కడ ఉద్యోగులుగా నియమించుకోమని ఆ కంపెనీ సీఈవో కృతివాసన్ తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం స్థానిక ప్రతిభావంతుల నియామకంపై టీసీఎస్ దృష్టి పెడుతుంది. ప్రస్తుతం అమెరికాలోని సుమారు 33 వేల టీసీఎస్ ఉద్యోగుల్లో సుమారు 11 వేల మంది హెచ్-1బీ వీసాదారులు ఉన్నారు. హెచ్-1బీ వీసా కలిగిన ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనుకుంటున్నట్టు కృతివాసన్ తెలిపారు. ఉద్యోగుల కోసం ఎల్-1వీసాల సదుపాయం ఉన్నప్పటికీ అవి హెచ్-1బీని పూర్తిగా భర్తీ చేయలేవని ఆయన చెప్పారు.

# ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..




అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ

## అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!




పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 120-%దీ, 201, 409, 420, 477-ూ% కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకు పైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## మహిళలకు శాశ్వత ఉద్యోగం



**పట్నా:** బిహార్‌లో వచ్చేనెల(నవంబర్)లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేతల ప్రచార పర్వం కొనసాగుతోంది. తాజాగా రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) నేత తేజస్వీ యాదవ్ రాష్ట్రంలోని మహిళలకు భారీ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటామని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆర్‌జేడీ నేత నేత తేజస్వీ యాదవ్ తన ఎన్నికల ప్రచారంలో 'జీవికా దీదీ'లపై హామీల వర్షం కురిపించారు. బిహార్‌లో తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 'జీవికా దీదీ'లకు రూ. 30 వేల జీతంతోపాటు వారు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, బీమా కవరేజీని అందిస్తామని హామీనిచ్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వ చేపట్టిన 'జీవికా దీదీ' పథకం తీరుతెన్నులపై తేజస్వీ పలు విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో 'జీవికా దీదీ'లకు అన్యాయం జరుగుతున్నదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ పథకంలోని మహిళలను పర్మినెంట్ చేయాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని తాము నిర్ణయించామని తేజస్వీ పేర్కొన్నారు. వారి జీతం కూడా నెలకు రూ. 30 వేలకు పెంచుతామని, ఇది సాధారణ ప్రకటన కాదని అన్నారు. జీవికా దీదీల దీర్ఘకాల డిమాండ్ సాకారం చేయనున్నామని తేజస్వి యాదవ్ పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జీవికా దీదీల ప్రస్తుత రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, రాబోయే రెండేళ్లకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. దీనికితోడు ప్రతి జీవికా దీదీకి నెలకు రూ. రెండువేల అదనపు భత్యం, రూ. ఐదు లక్షల బీమా కవరేజ్ అందిస్తామన్నారు. కాగా 'జీవికా దీదీ' పథకం ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకాంశంగా మారింది.

## 'మా నాన్న తర్వాతి సీఎం



**బెంగళూరు:** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య బాంబు పేల్చారు. మా నాన్న కెరీర్ ముగిసింది. ఇక కర్ణాటక కాంగ్రెస్‌ను ముందుండి నడిపించే శక్తిసామర్థ్యాలు, ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఆ రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని వ్యాఖ్యానించారు. బెళగావి జిల్లాలోని రాయ్‌బాగ్ తాలూకా కప్పలగుడ్డి గ్రామంలో మహాకవి కనకదాసు విగ్రహ ఆవిష్కరణలో యతీంద్ర సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యతీంద్ర తన తండ్రి, సీఎం సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నా తండ్రి తన రాజకీయ జీవితంలో చివరి దశలో ఉన్నారు. ఈ దశలో, ఆయనకు బలమైన భావజాలం, ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు. ఆ నాయకుడే మంత్రి సతీష్ జార్కిహోళి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టి, పార్టీని సమర్థవంతంగా నడిపించగల వ్యక్తి. అటువంటి సైద్ధాంతిక విశ్వాసం ఉన్న నాయకుడిని గుర్తించడం చాలా అరుదు' అని నేను గట్టిగా నమ్ముతున్నాను. సతీష్ సీఎంగా బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.

**హీటెక్కిస్తున్న యతీంద్ర సిద్ధరామయ్య కామెంట్స్!**

కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. యతీంద్ర సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు వ్యూహాత్మకంగా ఉన్నాయని భావిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో రెండు ప్రధాన వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకటి సీఎం సిద్ధరామయ్య వర్గం, మరొకటి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం. గత కొన్ని నెలలుగా 'కర్ణాటక సీఎం మార్పు' అనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పార్టీ అంతర్గత ఒప్పందం ప్రకారం, సిద్ధరామయ్య పదవీ కాలం ముగిసిన తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించనున్నారనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. అయితే, డీకే శివకుమార్ ఈ ఊహాగానాలను ఖండిస్తూ..'నాకేం అంత తొందర లేదు' అంటూ స్పందించారు. ఇలాంటి పరిస్థితుల్లో యతీంద్ర చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆయన తన తండ్రి తర్వాత సీఎం పదవికి సతీష్ జార్కిహోళి మాత్రమే అర్హుడు అంటూ కామెంట్లు చేశారు. డీకే శివకుమార్ వర్గాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి అనంతరం గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం దీపావళి అనంతరం రెండు రోజుల తర్వాత బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితికి చేరింది. ఏకంగా ఏక్యూఐ లెవెల్స్ 345గా నమోదయ్యాయి. ఉదయం 6:15 గంటల సమయంలో అశోక్ విహార్, బవానా, దిల్షాద్ గార్డెన్ ప్రాంతాల్లో ఏక్యూఐ 380గా నమోదైంది. డీటీయూ, ఎయిర్‌పోర్ట్, లోధి రోడ్డు సహా ఇతర ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ కూడా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి. ఫలితంగా రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుప్రీంకోర్టు విధించిన మూడు గంటల పరిమితిని ఉల్లంఘించి చాలా మంది ప్రజలు టపాసులు కాల్చడంతో మంగళవారం ఢిల్లీలోని రెడ్ జోన్‌లో వాయు నాణ్యత చాలా తక్కువ (వెరీ పూర్) స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బులెటిన్ ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 352 పాయింట్లుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితి కంటే ఇది 15 రెట్లు ఎక్కువ. ఈ నెల 20న ఏక్యూఐ 345 పాయింట్లుగా నమోదైంది.ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏఖీఎ) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఏఖీఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక ఏఖీఎ 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఏఖీఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఏఖీఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

# 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

**హైదరాబాద్ :** పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది. సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయత్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: "ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రొడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద"న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు. "ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల



లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించగలం?" అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లోరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లోరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయినప్పుడు.. లవణాలను ఎక్కువుగా కోల్పోయినప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు రాఖీకు అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం.ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్ని పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, "మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు." యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ అధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై రాఖీా ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. 'ఈ డ్రింక్ చిఊటా ప్రమాణాలకు అనుగునమైన రాఖీా కాదు' అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది. ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో ఖఎఒ వేశారు. ఆమె పోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా రాఖీా ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

**హైదరాబాద్ :** జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. మరో 20 రోజుల పాటు ఎన్నికల ప్రచారం జరగనుంది. నవంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉపఎన్నిక ప్రచార ఘట్టం ముగియనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఉపఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, నేతలు తమ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ గెలుపుకు సీఎం రేవంత్ రెడ్డి, సిట్టింగ్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. వీరిద్దరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం వేడెక్కింది. ప్రస్తుతం ఈ ఉపఎన్నిక అటు అధికార కాంగ్రెస్‌కు, ఇటు సిట్టింగ్ స్థానం కాపాడుకొని తన బలాన్ని రుజువు చేసుకునేందుకు బీఆర్ఎస్‌కు కీలకం. అయితే, ఇప్పటి వరకు అటు సీఎం రేవంత్ రెడ్డి కానీ, ఇటు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. అయితే, మరో 20 రోజుల పాటు ఈ ఎన్నికల ప్రచారం సాగనుంది. ఇప్పటికే సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల గెలుపు వ్యూహాలపై పలు దఫాలుగా పార్టీ ముఖ్యులతో సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అటు కాంగ్రెస్ నుండి మంత్రులు రంగంలోకి దిగి ప్రచారంలో తమదైన శైలిలో ముందుకు సాగుతుంటే, ఇటు బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఇప్పటి దాకా తాజా, మాజీ సీఎంల ప్రచార షెడ్యూల్‌పై మాత్రం అటు గాంధీ భవన్ వర్గాలు, ఇటు తెలంగాణ భవన్ వర్గాలు నోరు విప్పడం లేదు.ఇప్పటి దాకా అన్ని పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా దృష్టి పెట్టాయి. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుండి నవీన్ యాదవ్, బీజేపీ నుండి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. శాసన సభ షెడ్యూల్ విడుదల నుండి నేటి వరకు అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహాలపై మూడు పార్టీలు దృష్టి పెట్టాయి. అభ్యర్థులు ఖరారు కావడంతో పార్టీ నేతలంతా జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బాట పట్టారు.కాంగ్రెస్ నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. అయితే, ఇప్పటి దాకా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ మాత్రం ఖరారు కాలేదు. ఎన్నికల ప్రచారం మరో మూడు వారాలు సాగనుండడంతో, చివరి వారం రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉందని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు.మరోవైపు, గత శాసన సభ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాని పరిస్థితి ఉంది. అయినా, సికింద్రాబాద్ కంటోన్మెంట్




ఉపఎన్నికలో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఉపఎన్నికలోనూ అదే ఫలితం రావచ్చని కొందరు నేతలు చెపుతుంటే, హైడ్రామా కారణంగా నగర ఓటర్లలో కాంగ్రెస్ పట్ల కొంత విముఖత ఉందని, ఇది ప్రభావం ఈ ఉపఎన్నిక ఫలితంపై చూపవచ్చని మరి కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఒకటి రెండు ప్రచార సభల్లో పాల్గొనవచ్చు లేదా పాల్గొనకపోవచ్చని చెబుతున్నారు. సీఎం ప్రచారం చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ గెలవకపోతే అది రాజకీయంగా ఓ మచ్చగా మిగలవచ్చని, అందుకే ఈ ఉపఎన్నిక ప్రచారానికి దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే, ఇప్పటి వరకు అలాంటి సంకేతాలు ఏవీ సీఎం నుండి రాలేదన్నది ఆయన సన్నిహితుల మాట.ఇప్పటి దాకా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అటు కేటీఆర్, ఇటు హరీశ్ రావులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారే మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. అయితే, ఈ ఉపఎన్నికల ప్రచారంలో కేసీఆర్ అసలు పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది. సాధారణ ఎన్నికల్లో సైతం కేసీఆర్ చివరి నిమిషంలోనే ప్రచారంలో పాల్గొనడం జరుగుతూ ఉండేది. అయితే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో సైతం కేసీఆర్ ప్రచారంలో పాల్గొనలేదు. ఆ ఎన్నికల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేత పద్మారావ్ గౌడ్‌లే ప్రచారం నిర్వహించారు. ఆ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ విజయం సాధించారు. అయితే, ఇటీవలి పార్టీలో జరిగిన పరిణామాలు, అటు ప్రభుత్వ విచారణలు, ఆరోపణల నేపథ్యంలో కేసీఆర్ ఉపఎన్నిక ప్రచార బరిలో దిగుతారా, లేదా అన్న చర్చ సాగుతోంది. అయితే, పార్టీ ముఖ్యనేతలు మాత్రం ఒకటి రెండు ప్రచార సభలు లేదా రోడ్ షోలు నిర్వహించాలని పార్టీ అధినేతను కోరినట్లు సమాచారం. ఇప్పటి దాకా ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ బలంగా తయారవడానికి బీజేపీ ఎన్నో ఏళ్ల నుండి కృషి చేస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో తన బలాన్ని పెంచుకోవాలన్నది ఆ పార్టీ వ్యూహం. అందుకు వేదికగా జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో తన సత్తా చాటేందుకు కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాంచందర్ రావుకు ఇది తొలి పరీక్ష. ఈ ఉపఎన్నికలో సత్తా చాటాలని ఆయన భావిస్తున్నారు. అంతే కాకుండా, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జూబ్లీ హిల్స్ ఉండడంతో అక్కడి నుండి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి సైతం ఈ స్థానంలో కమలం పార్టీ వికసించాలని కోరుకుంటున్నారు. గతంలో ఇక్కడి నుండే పోటీ చేసి ఓడిపోయిన దీపక్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు బాట పట్టాలని, తద్వారా రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం అని చాటేందుకు కమలం నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే కిషన్ రెడ్డి, రాంచందర్ రావులు ప్రచార బాట పట్టారు. మరి కొద్ది రోజుల్లో మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ నుండి ముఖ్యనేతలు ఇప్పటికే ప్రచార బరిలో దిగగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచార తీరుతెన్నులపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. అటు కాంగ్రెస్ నుండి సీఎం రేవంత్, ఇటు బీఆర్ఎస్ నుండి కేసీఆర్, బీజేపీ నుండి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ వంటి వారు ప్రచారంలోకి దిగితే మాత్రం ఈ పోటీ రసవత్తరంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## మెదక్ కాంగ్రెస్ లో కలహాల కాపురం

**మెదక్ :** జహీరాబాద్ సెగ్మెంట్ రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గాలలో ఒకటి. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న బాగారెడ్డి ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మలిచారు. ఆ తర్వాత గీతారెడ్డి ఆ పరంపరను కొనసాగిస్తూ వచ్చారు.అయితే గత కొంత కాలంగా గీతారెడ్డి వయోభారంతో నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో ఆమె పోటీకి దూరంగా ఉండిపోవడంతో వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి చంద్రశేఖ పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు చేతిలో ఓడిపోయారు. తన ఓటమికి సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డితో పాటు మరో నేత ఉజ్వల్ రెడ్డే కారణమని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆరోపణలు గుప్పించడంతో గ్రూపు రాజకీయాలకు తెరలేచినట్లైంది.సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మరో నాయకుడు ఉజ్వల్‌రెడ్డి, చంద్రశేఖర్ ముగ్గురు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. ఇటీవల జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డిని చంద్రశేఖర్ సస్పెండ్ చేశాడు. అయితే ఆ సస్పెన్షన్ చెల్లదంటూ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి వెంటనే ప్రకటించడం సంచలనం రేపింది.తను ముఖ్యకార్యకర్తల సమావేశం పెడితే కార్యకర్తల్ని నర్సింహారెడ్డి రాకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని, అందుకే సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చంద్రశేఖర్ చెప్తున్నారు. నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు గిరిధర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ పరిణామాలతో గ్రూపు రాజకీయాలు మరోసారి భగ్గుమన్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సీటుగా ఉన్న జహీరాబాద్‌లో చంద్రశేఖర్ ఓడిపోవడానికి ఆయన వ్యవహారశైలే ప్రధాన కారణమని గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. అయినా చంద్రశేఖర్ వ్యవహార శైలిలో ఏమాత్రం మార్పు రాలేదన్నది వారి వాదన. ఇలా మూడు గ్రూపులుగా విడిపోయి పార్టీ ప్రతిష్టను మరింత దిగజార్చుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారని అన్నారు. నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో నగరంలో ఐఐటి, ట్రిపుల్ ఐటీ, హెచ్‌సీయూ, ఉస్మానియా యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు శాస్త్ర సాంకేతిక రంగాలకు దన్నుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఐటీ, రక్షణ వంటి అనేక రకాల క్లస్టర్స్‌లో పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పేస్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జియో ప్యాక్ సీఈఓ, వ్యవస్థాపకుడు ముర్తజ కురసాని తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌కు పైసలిస్తారు.. విద్యార్థులకు లేవా?




**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా అని మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు బుధవారం ఉదయం బండి సంజయ్ వెళ్లారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం, బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..' ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా?. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ నుంచే పైసలు పంపుతున్నారు కదా. మరి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా?. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయి. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి నిరసనలకు దిగుతాం. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని హెచ్చరిస్తున్నాం. ఇదే సమయంలో కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని అన్నారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారు అంటూ విమర్శలు చేశారు.

## పీక్స్‌కు చేరిన పొలిటికల్ హీట్

-మొదటిపేజీ తరువాయి

సైతం తానే స్వయంగా వెళ్లి కలసి , వారి మెప్పుపొందరాంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు.ప్రతిపక్ష బీఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కూడా నవీన్ కలిసారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇలా పార్టీలతో సంబంధం లేకుండా మనోడు అనిపించుకునేలా నవీన్ వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. గతంలో రెండు సార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, ముఖ్యంగా ఎంఐఎం మద్దతు దండిగా ఉన్న నేపధ్యంలో గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు నవీన్ కుమార్ యాదవ్. నామినేషన్ ముందు వరకూ శత్రువులను సైతం దగ్గర చేసుకునే ప్రయత్నం చేయడం, నామినేషన్ తరువాత ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేయడం ద్వారా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి,సానుభూతి, బీఆర్ ఎస్ బలమైన క్యాడర్ ను తట్టుకుని నవిన్ విజయం సాధిస్తారా లేదా అనేది వేచిచూడాలి.జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ది లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం తీరు కాంగ్రెస్ , బీఆర్ ఎస్ కు దీటుగా కొనసాగుతో?ంది. గత ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ ను ఏమాత్రం అభివృద్ది చేయలేదని,బిజేపి అధికారంలోకి వస్తే ,మేం చేయబోయే అభివృద్ది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు దీపక్ రెడ్డి. గత ఎన్నికల సమయంలో మేము మూడవ స్దానంలో ఉన్నాం. ఇప్పుడు రెండ స్దానికి? చేరుకున్నాం. నెక్ట్స్ ఈ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయమే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎఐఎం ,కాంగ్రెస్ కలిసినా భయంలేదు. మాకు పదిశాతం ఓట్లు పెరిగితే చాలు గెలిచితీరుతామంటున్నారు. దేశంలో మోదీ అభివృద్ది , కిషన్ రెడ్డి నాయకత్వంతో గెలపు పక్కా అంటూ లెక్కలు చెప్పేస్తున్నారు. పోటీ బీఆర్ ఎస్ వర్సెస్ బీజేపి మధ్యే ఉంది. గెలిచేది బీజేపినేని, ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారం పీక్స్ కు తీసుకెళుతున్నారు లంకల దీపక్ రెడ్డి. అధికార కాంగ్రెస్ ను లైట్ తీసుకున్న బీజేపి అభ్యర్ది గెలుపు లెక్కలు పోలింగ్ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ తెస్తాయో , లేదో వేచిచూడాలి.

## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలటెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు.

# గోండు బొబ్బిలి కొమరం భీం చిత్రపటానికి ఘన నివాళులర్పించిన ఆదివాసీ నాయకులు.

**తక్షణమే టి.ఏ.సి ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియమాకల చట్టం ప్రకటించాలి.**

**పోతవరం గ్రామంలో ఘనంగా కొమరం భీం 124 వ జయంతి వేడుకలు.**




**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం :** అల్లూరి సీతారామరాజుల్లా,రంపచోడవరం నియోజకవర్గం ,దేవీపట్నం మండలం,దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో ఉన్న రామాలయం నందు గోండు బొబ్బిలి కొమరం భీమ్ 124 జయంతి వేడుకలు సందర్భంగా ఘనంగా పూలమాలలతో నివాళు లు అర్పించామని ఏపీ ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నైజాం పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీ పోరాటయోధుడు కొమరం భీం జల్ జంగిల్ జమీన్ నినాదం పేరుతో అమాయక ఆదివాసులను చైతన్య పరిచి ఆదివాసీల హక్కులు చట్టాల పరిరక్షణ కోసం,నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి అలుపెరగని పోరాటం చేసి వీరమరణం పొందిన ఆదివాసీల ఆరాధ్యదైవం కొమరం భీం అన్నారు.ఈ సందర్భంగా భారత్ ఆదివాసి పార్టీ దేవీపట్నం మండల అధ్యక్షులు చవలం విద్యాసాగర్ మాట్లాడుతూ...కొమరం భీం స్ఫూర్తితో నేటి తరం ఆదివాసీ యువతీ యువకులు షెడ్యూల్డ్ ప్రాంత సంస్కృతి పరిరక్షణ కోసం,నిధులు,నీళ్లు,నియమకాలు ఆదివాసీలకే దక్కాలని శాంతియుత ఐక్య పోరాటాలకు ,మలిదశ ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.షెడ్యూల్డ్ ప్రాంతంలోని ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ తక్షణమే స్పందించి టి.ఏ.సి ద్వారా తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని ,అలాగే 35 ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు మరియు ఉపాధి అవకాశాలు స్థానిక ఆదివాసీలకు మొదటి ప్రయారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే ఆదివాసీలంతా భవిష్యత్తులో ఓటు బ్యాంకుతో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం, దేవారం ఎంపీటీసీ సభ్యులు తుర్రం జగదీష్ దొర, కారం రంగారావు దొర,కారం సత్యనారాయణ దొర, మడకం కృష్ణ దొర,కుంజం అబ్బులు దొర,చవలం వెంకాయమ్మ,తాటి గంగాభవాని,కారం శ్రీనివాస్ దొర మొదలైన వారు పాల్గొన్నరన్నారు

# విప్లవ వీరుడు, పోరాటయోధుడు కొమరం భీమ్ జయంతి

**వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అంబేద్కర్ సెంటర్ నందు కొమరం భీమ్ జయంతి సందర్భంగా గోండు విప్లవ వీరుడు కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసీ ఆత్మగౌరవ ప్రతీక, విప్లవ వీరుడు కొమురం భీమ్. అడవి బిడ్డల ఘీంకార స్వరం ఆయన అని, ఆదివాసుల స్వయం ప్రతిపత్తే ధ్యేయంగా ఎగిసిన ఉద్యమబావుట, దేశానికి స్వాతంత్రం రాకముందే 'జల్ జంగల్ జమీన్' నినాదంతో పోరు తలపెట్టిన పోరాట యోధుడు కోమరం భీం అని ఈ సందర్భంగా తెలియపరిచారు. పదిహేనేళ్ల వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించరు. కొమరం భీమ్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడాడు. ఇతను అడవిని జీవనోపాధిగా చేసుకొని,అన్ని రకాలుగా నిజాం అరాచక ప్రభుత్వాన్ని, అధికారాలను ఎదిరించాడు. అతను నిజాం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు. పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా, తమ భూమిలో తమదే అధికారం అని జల్ జంగల్ జమీన్ (భూమి. అడవి.నీరు మాదే) అనే నినాదంతో ఉద్యమించిన యోధుడినీ ఇలా స్మరించుకోవడం ఎంతో గర్వంగా ఉంది అని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనారిటీ అధ్యక్షుడు రహీం భాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజమాలలతో ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

**గజమాలతో విగ్రహకి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించిన మణుగూరు ఆదివాసీ జేఏసీ నాయకులు**

**ఆదివాసీల భవిష్యత్తు కోసం "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలి**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** కొమరం భీమ్ 125 వ జయంతి సందర్భంగా మణుగూరు మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర ఉపాధ్యక్షుడు పూనెం రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. కొమురం భీమ్ జల్-జంగిల్-జమిన్ అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించారని ఇప్పుడు నిరుద్యోగ యువత కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలని, ఆదివాసీల హక్కులను చట్టాలను సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాలని ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసి యువత యువకులు చదువుల్లో, ముందుకు సాగాలని రాజకీయ, ఆర్థిక, వ్యాపార, ఉద్యోగ రంగంలో అభివృద్ధి సాధించాలంటే భవిష్యత్తులో ఉద్యమాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ నాయకులు సమాజానికి పిలుపునిచ్చారు.

**ఈ సందర్భంగా మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర మాట్లాడుతూ..**
కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచింది. ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి. 1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడు. అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండింది. తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడు. నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారు. అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించింది. అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది. కొమరం భీమ్ ఉద్యమం 19281940 మధ్య జోడేఘాట్ అడవుల్లో కేంద్రంగా ఏర్పడింది. భీమ్ తన సహచరులతో కలిసి, నిజాం ప్రభుత్వానికి సవాలు విసిరి, ఈ ప్రాంతం నుండి పోరాటం నడిపించాడు. రజాకార్ల దుర్మార్గాలు, నిజాం సైన్యం తమ కార్యకలాపాలను నిరోదించడానికి ప్రయత్నించాయి. కానీ భీమ్ తిరిగి, తన మనుగడతో గెరిల్లా పోరాటం చేసాడు. అతని పోరాటం భక్తి, చైతన్యం ఆధారంగా కొనసాగింది. ఎప్పటికప్పుడు ఈ పోరాటం స్వతంత్రతకే పరిమితం కాకుండా, గిరిజనుల జీవనహక్కుల పరిరక్షణకు, భూమి, అడవి వంటి జీవనాధారాలకు సంబంధించినది. 1940లో, అక్టోబర్ 27న, నిజాం సైన్యం జోడేఘాట్ వద్ద భీమ్ స్థావరాన్ని ముట్టడించింది. తుపాకులు తక్కువగా ఉండి, కానీ అతని ధైర్యం మరియు శక్తి ప్రాచుర్యం పొందింది. చివరగా, నిజాం సైన్యం చేతిలో వీరమరణం పొందిన భీమ్, గిరిజన చరిత్రలో శాశ్వత స్థానాన్ని పొందాడు.

**ఉపాధ్యక్షుడు పూనెం రమేష్ మాట్లాడుతూ..**
ఆయన పోరాటంలో మృతిచెందినా, "జల్, జంగిల్, జమీన్" అనే తత్వం ప్రతిఫలిస్తుంది. భీమ్ జీవితం, 21వ శతాబ్దంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలి. మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారింది. ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదు, మన అందరి భవిష్యత్తు కోసం "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర, ఉపాధ్యక్షుడు పూనెం రమేష్, జోగ సురేందర్ దొర, గనిబోయిన ముత్తయ్య, ఇర్ప రవి కుమార్ దొర, కొమరం అనిల్, వజ్జ జ్యోతి బసు, కుంజ రామకృష్ణ, గనిబోయిన నాగేశ్వరరావు, బండారి శ్రీను, కారం నర్సింహారావు, వర్స విజయ్, సోడే గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లాలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీలు

**ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నజీరుద్దీన్**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో,ఉన్నటువంటి 108 అంబులెన్సు ను ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ మరియు హనుమకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులను మరియు అంబులెన్సు లోని సక్షన్ ఆపరేటర్, ఏఈడి, గ్లూకోమీటర్, మానిటర్, ఆక్సిజన్, థర్మామీటర్ మొదలగు పరికరాలు పరిశీలించారు.. మండల ప్రజలకు అందుతున్న సేవల పట్ల మరియు సిబ్బంది పనితీరుకు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ సిబ్బంది అప్రమతంగా ఉండాలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఫోన్ వచ్చిన వెంటనే 30 సెకండ్లలో బయలుదేరి బాధితులకు నాణ్యమైన ప్రాథమిక చికిత్స అందిస్తూ హాస్పిటల్ కి తరలించాలని తెలిపారు. ఎమర్జెన్సీ సర్వీస్ వాహన ఉద్యోగులు ఈ ఎం టీ బండ ఉపేందర్, పైలట్ చెలికే తిరుపతి పాల్గొన్నారు.

## జనగామ లో తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కె.జి.బి.వి హాస్టల్ లో హెల్త్ చెకప్ కార్యక్రమం




**సామాన్యుడి అస్త్రం జనగామ :** కలెక్టర్ ఆదేశం మేరకు జనగామ జిల్లా చౌడారం గ్రామంలో నీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కె.జి.బి.వి హాస్టల్ లో ఉన్న స్టూడెంట్స్ కి హెల్త్ చెకప్ చేసి దిక్సూచి కార్యక్రమంలో భాగంగా స్టూడెంట్స్ కి హెల్త్ కార్డ్ లు జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.పూజ, డా. వినీతరామ్, ఏ.న్.ఎం, వసంత, మంజుల సి చ్.ఓ హెచ్ వీ సేనారని భాగ్యలక్ష్మి, టీ.జీ.ఎం స్ ప్రిన్సిపాల్ సుదీర్ రెడ్డి కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ రాణి హెచ్.ఈ.ఓ. మెయిన్ ఎం పి.హెచ్ మనోహర్ ఎల్ టి ఉదయ్ విలేజ్ ఆశ స్వరూప ,లత తదితరులు పాల్గొన్నారు.

## దైవదర్శనానికి గొప్ప అవకాశం

**కార్తీక మాసం పురస్కరించుకొని తెలంగాణ ఆర్టీసీలో పుణ్యక్షేత్రాల సందర్శన**

**- డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి**



**సామాన్యుడు అస్త్రం వైరా:** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కొత్తగూడెం విభాగం ప్రత్యేక సర్వీసులను ప్రకటించిందని బుధవారం ఏన్కూర్ మండల కేంద్రంలో వి. బి. ఓ ఆఫీసర్ విసనపల్లి శ్యాముల్, ఎస్ కే రఫీ ప్రచారం నిర్వహించారు. కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించడం జరుగుతుందని విలేకరులకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కొత్తగూడెం, పాల్వంచల నుండి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట ఈ పంచారామాలకు సూపర్ లగ్జరీ బస్సు, నడపబడుతుందని ఈనెల 26న రాత్రి 9 గంటలకు కొత్తగూడెం నుండి బస్సు బయలుదేరుతుందని అదేవిధంగా అన్నవరం కు డీలక్స్ సర్వీస్ కూడా రాత్రి 9 గంటలకు నడపబడుతుంది అని అన్నారు. పంచారామాలకు టికెట్ ధర పెద్దలకు..రూ.2050/-పిల్లలకు..రూ.1050/-... అన్నవరం కు పెద్దలకు.. రూ.730/- పిల్లలకు రూ..420/-నిర్ణయించడం జరిగిందని అన్నారు. పూర్తి సమాచారం కోసం 90103 74644 నెంబర్కు సంప్రదించాలని కోరారు ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు.

## బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జిలతో సమావేశం

**పాల్గొన్న మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి**

**హాజరైన బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యం లో సోమాజిగూడ డివిజన్ లో మాగంటి సునీతమ్మ ను గెలిపించు కోవటానికి సామాజిక మాధ్యమాలలో నిర్వహించాల్సిన ప్రచార అంశాలపై దివంగత నేత మాగంటి గోపీనాథ్ గారి క్యాంప్ ఆఫీస్ శ్రీనగర్ కాలనిలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జి సతీష్,న్యాయవాది దీప్తి, భూత్ ఇంచార్జిలు,సోషల్ మీడియా ఆర్గనైసర్స్,స్థానిక నాయకులుతదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ.ఎస్.ఐ. పథకం అమలు

**జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** కార్పొరేట్ ఆఫీస్ ఆదేశాల ప్రకారంగా, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ.ఎస్.ఐ పథకాన్ని అమలు చేయడానికి అనుమతి ఇచ్చినట్లు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఈ.ఎస్.ఐ. పథకంను సింగరేణిలో అమలు పరుస్తున్నామని మరియు ఈ పథకం ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య, లభిస్తుంది. మరియు ఇతర ప్రయోజనాలు ఈ పథకంలో నమోదు చేసుకొనుటకు అర్హత: కాంట్రాక్టర్ వద్ద 10 మందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులు పని చేస్తున్న వారు మరియు 21,000/- లోపు జీతం పొందుతున్న వారు మరియు నాన్ మైనింగ్ పనిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు ఈ స్కీమ్ లో నమోదు చేసుకొనుటకు అర్హులు. ఈ.ఎస్.ఐ స్కీమ్ లో కాంట్రాక్టర్ మరియు వారి వద్ద పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల వివరములను నమోదు చేసుకోవలెను. ఇందులో భాగంగా, నమోదు కార్యక్రమం ఈ.ఎస్.ఐ.సి. (%జుూ×జ%), హైదరాబాద్ అధికారులు ఆధ్వర్యంలో 23.10.2025 మరియు 24.10.2025 తేదీలలో ఉదయం 10:00 గంటలకు జనరల్ మేనేజర్ కార్యాలయం, మణుగూరు ఏరియా లో జరుగుతుంది. నమోదు చేసుకొనుటకు ఈ క్రింద తెలుపబడిన పత్రాలను కాంట్రాక్టర్స్ తీసుకోరావలెను. కాంట్రాక్టర్ సమర్పించవలసిన పత్రాలు 1. కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ 2. ఆధార్ కార్డు 3. పాన్ కార్డు 4. 5. పాస్పోర్ట్ సైజు ఫోటోలు - 2 (హార్డ్ కాపీలు) 6. పాస్పోర్ట్ సైజు ఫోటో (సాఫ్ట్ కాపీ 50 నుండి 100 లోపుగా) 7. మొబైల్ నంబర్ 8. ఇమెయిల్ కాంట్రాక్టర్ ఉద్యోగులు సమర్పించవలసిన పత్రాలు 1. ఉద్యోగి ఆధార్ కార్డు 2. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు 3. పాస్పోర్ట్ సైజు ఫోటో (సాఫ్ట్ కాపీ - 50 నుండి 100 లోపుగా) 4. జీత వివరాలు / స్టేట్మెంట్ 5. మొబైల్ నంబర్ కావున, పై విషయమును గమనించి నాన్ మైనింగ్ పనిలో అలాట్ అయిన కాంట్రాక్టర్స్ అందరూ ఈ ఈఎస్ఐ స్కీమ్ లో తప్పనిసరిగా వారి దగ్గర పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల మరియు వారి కుటుంబసభ్యుల వివరాలను తేదీ: 23.10.2025 మరియు 24.10.2025 లో నమోదు చేసుకొనవలెను. అన్ని ప్రిన్సిపల్ ఎంప్లాయర్లు, ఏజెంట్లు, విభాగాధిపతులు మరియు తమ పరిధిలోని కాంట్రాక్టర్లను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, అవసరమైన పత్రాలతో హాజరు కావాలని సూచించబడింది.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్...

**ఐకెపి సెంటర్లను మహిళా మణులు ,రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు...**



**సామాన్యుడి అస్త్రం కోనరావుపేట :** రైతును రాజుగా,రారాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.మండలంలోని వట్టిమల్ల గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ ) టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా అధికారులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టెడు అన్నం పెట్టేది రైతన్నే అని అలాంటి రైతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని స్పష్టం చేశారు.రైతన్నలు పండించిన వరి పంటకు ఏ రకం ధాన్యానికి 2389రూ, బి రకం ధ్యానానికి 2369 రూ కనీస మద్దతు ధర లభిస్తుంది అని అన్నారు.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి అని అన్నారు.సన్నం రకం వడ్లకు 500 బోనస్ ప్రకటించడం జరిగింది అని,25 లక్షల కోట్లతో రైతులకు రుణమాఫీ చేశామన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిందని,రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని,ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఎ శేషాద్రి రెడ్డి,అడిషనల్ కలెక్టర్ నాగేష్, డిఎస్ఓ చంద్రశేఖర్, కోనరావుపేట తహసిల్దార్ వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా.కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ బండ నర్సయ్య,ఏఎంసి చైర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్,డైరెక్టర్స్,గ్రామశాఖ అధ్యక్షులు చెప్యాల రాజు,సీనియర్ నాయకులు దాదే సత్తయ్య, లక్కం రమేష్, కర్రె శంకర్, దీటి దేవయ్య,వడ్డేపల్లి మధు, నల్ల మధు,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బి ఎమ్ డి)పరీక్షలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ ఆయుష్మాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బి ఎమ్ డి)పరీక్షలు ఆయుష్మాన్ హాస్పిటల్ జనగామ ఆధ్వర్యంలో జనగామ లోని ఆయుష్మాన్ హాస్పిటల్ నందు 22-10-25 బుధవారం రోజున ఉదయం 11:00 నుండి 2:00 వరకి ఉచితంగా సుమారు 100 మందికి ప్రముఖ ఆర్థోపెడిసియన్ డాక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో అవసరార్థులకి ఎముక సాంద్రత పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షల ద్వారా మన శరీరంలోని ఎముకల యొక్క గట్టితనం మరియు పెలుసుతనం ఒక నిర్ధారణ చేసుకొని దాని ద్వారా ఎముకల యొక్క ఆరోగ్యస్థితి అయిన సాంద్రత మరియు ఘనపరిమాణం తెలుసుకొనుటకు చేసే పరీక్షలు ఈ పరీక్షలు చేయడం ద్వారా మన శరీరంలోని ఎముకల యొక్క గట్టితనాన్ని పెంచుకోవడానికి ఒక అవకాశంగా ఉపయోగ పడుతుంది. తద్వారా మనము ఆరోగ్యకరమైన జీవితాన్ని మెరుగు పరుచు కొవచ్చు అని డాక్టర్ అభిలాష్ తెలిపారు ఈ శిబిరాన్ని సందర్శించిన అవసరార్థులందరూ ఆయుష్మాన్ హాస్పిటల్ యొక్క సేవలను కొనియాడారు ఇలాంటి ఉచిత శిబిరాలని నిర్వహించి సామాజిక సేవను కూడా అందించి వారి యొక్క సేవ తత్పరతను తెలియజేశారు అని వచ్చిన వారందరూ కొనియాడారు ఈ శిబిరాన్ని ఉద్దేశించి హాస్పిటల్ యజమాన్యం రమేష్ మాట్లాడుతూ ఇలాంటి సేవలను మీకు గతంలో కూడా అందించాము ఇకముందు కూడా కొత్త రకమైన సేవలను సాంకేతిక రంగంలో కొత్త కొత్త వినూత్నమైన పరీక్షలు నిలబెడుతున్నాయి అలాంటి వాటిని కూడా మన యొక్క జనగామ నందు జనగామ ప్రజల కోసం అందించుటకు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.హాస్పిటల్ యొక్క సేవలను వినియోగించుకున్నందుకు వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ శిబిరంలో కర్నూల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మరియు డాక్టర్ అభిలాష్ అదేవిధంగా హాస్పిటల్ యొక్క పరివారం పాల్గొన్నారు

## షాద్ నగర్ లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు

**సీఐ విజయ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ తనిఖీలు**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణ పరిధిలోని ఎలికట్ట చౌరస్తాలో సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై చర్యలు చేపట్టారు. లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, హెల్మెట్ వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణ కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు.అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి తప్పిదాలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు



## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలుపు ఎవరూ ఆపలేరు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**యూసుఫ్ గూడా డివిజన్ 56వ బూత్ ఇన్చార్జిగా ఎమ్మెల్యే శంకర్ నియామకం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి డివిజన్లో పర్యటన, కీలక సమావేశం**

**విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అనివార్యమని అన్ని విధాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్ గూడా డివిజన్ 56వ బూత్ ఇన్చార్జిగా నియమించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రాంత కాంగ్రెస్ నాయకులతో కీలక సమావేశాన్ని నిర్వహించి బూత్ పరిధిలో ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన కీలక నిర్ణయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు జూబ్లీహిల్స్ కు అవసరమని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం మాత్రం నెలల వ్యవధిలోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం సుమారు రూ. 140 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. "గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోగా.. ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేద ప్రజల కడుపు కొట్టింది. ప్రజా ప్రభుత్వం మాత్రం అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేసి కడుపునిండా అన్నం తినేందుకు సన్న బియ్యాన్ని అందిస్తున్నదనీ మరోవైపు ఉచితంగా 200 యూనిట్లు కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, వంట గ్యాస్ సబ్సిడీ వంటి అనేక క్షేమ పథకాలను అందజేస్తున్నది" అని ఆయన వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ అందించాల్సిన బాధ్యత ఇక్కడి ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడి మీద ఉందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సమస్యలను వినేందుకు కూడా సమయం ఇచ్చేది కాదని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజా ప్రభుత్వమని.. కష్టాలను, నష్టాలను చెప్పుకునే పేదలకు అవకాశం ఇస్తున్నదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కావలి కృష్ణ రాయికల్ శ్రీనివాస్ తుపాకుల శేఖర్ లింగారెడ్డిగూడెం అశోక్ సీతారాం కేకే కృష్ణ గంగమోని సత్తయ్య ఆవుల శివ శ్రీహరి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**మండల నాయకులు ఏన్కూర్సిపిఎం మండల నాయకులు ఏన్కూర్**



**సామాన్యుడు అస్త్రం వైరా :** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈరోజు సిపిఎం సిపిఎం బృందం సర్వే నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బానోత్ బాలాజీ పాల్గొని మాట్లాడారు ఈ సంవత్సరం కురిసినటువంటి అధిక వర్షాలకు ఏన్కూరు మండలంలోని పలు గ్రామాలలో పత్తి పంట పూర్తిగా దెబ్బతినిపోయిందని ఆయన అన్నారు ఖమ్మం జిల్లాలో ఏన్కూరు మండలంలో మిర్చి అధికంగా పండుతుందని ఈ వర్షాలకు మిర్చి పంట కూడా పూర్తిగా దెబ్బతిని పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రైతులు పెరిగిన మందు కట్ల ధరలతో అల్లాడిపోతుంటే దానికి తోడు ప్రకృతి వైపరీత్యాలతో కూడా రైతు దివాళి తీసిపోతున్నాడని వాటికి తోడు ఈరోజు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు రైతుల పట్ల నిమ్మకనిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం ఆలోచించి పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు ఎద్దేడిసిన వ్యవసాయం రైతు ఏడ్చిన ప్రభుత్వాలు చరిత్రలో ముందుకు పోలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు రైతు సంఘం మండల అధ్యక్షులు గుండా సత్యనారాయణ రెడ్డి పార్టీ మండల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు భూక్య లక్ష్మ ఇటుకలలేని గంగరాజు ఎట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## జెడ్పిహెచ్ఎస్ జూలూరుపాడు పాఠశాల లో వ్యక్తిత్వ వికాస శిక్షణా సదస్సు

**ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షణా నిపుణులు వై సురేంద్ర.**



**సామాన్యుడు అస్త్రం వైరా :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ వారి సహకారం తో, పాఠశాల హెచ్ఎం లక్ష్మీనరసింహ నరసయ్య ఆధ్వర్యం లో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్తగా రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత వై సురేందర్ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జీవితము లక్ష్యము ఆకర్షణ కోరికలు వంటి విషయాలపైన అవగాహన కల్పించడం జరిగింది. ఇప్పుడున్న ఏఐ జనరేషన్ కి తగ్గట్టుగా ఉండాలి అంటే ప్రతి విద్యార్థి స్కిల్స్ తో కూడినటువంటి విద్యాభ్యాసం చేయాలి అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ కార్యక్రమం ప్రతి విద్యార్థికి చాలా ఉపయోగ పడుతుంది అని ఆకలని సైతం మరిపించేలా వారి మాటలు విద్యార్థులు ఆకట్టుకున్నాయని విద్యార్థులు స్టేజి మీదకు వచ్చి మాట్లాడుతూ వారి జీవితంలో ఏం చేయాలనుకున్నారో చెప్పటం వారికి ఆనందాన్ని ఇచ్చింది అని తెలియజేశారు. అదేవిధంగా చదువుతోపాటు విలువలను బోధించడంలో అందించడంలో వారి పాఠశాల ఎప్పుడు ముందుంటుంది అని ప్రతి విద్యార్థి అభివృద్ధి పథంలో నడవాలి అని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. స్వర్గ పాల్గొన్న విద్యార్థులకు బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా సర్టిఫికెట్ కూడా అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు చాలా చురుగ్గా పాల్గొన్నారు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# పగలు వద్దన్నారట.. రాత్రి చేసేస్తున్నారు..

యమ్మీ హొటల్ పక్కన ఆగని అక్రమ నిర్మాణం..
చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న షాద్ నగర్ మున్సిపల్ అధికారి..
దగ్గరుండి పనులు చేయిస్తున్న కొందరు నాయకులు..
అక్రమ నిర్మాణం పై మున్సిపల్ కమిషనర్ మౌనవ్రతం..
ఆమెను బదిలీ చేయాలంటూ పెరుగుతున్న డిమాండ్లు..
అక్రమ నిర్మాణాన్ని ఆపడానికి ఎందుకంత భయం..?
మున్సిపల్ పై సామాన్యుల ప్రశ్నల వర్షం
లేదా షాద్ నగర్ లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి.. పీడ పోతుంది
మున్సిపల్ కమిషనర్ కు మాజీ కౌన్సిలర్ శ్రావణి సంచలన డిమాండ్



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** సాక్షాత్తు షాద్ నగర్ 44వ జాతీయ రహదారి పక్కన మూడు అంతస్తుల భవనం అక్రమంగా నిర్మాణం అవుతుంది.. ఏలాంటి అనుమతులు తీసుకోకుండా పనులు చక చకా జరిగిపోతున్నాయి.. దీనిని మీడియా ద్వారా వెలుగులోకి తెచ్చిన తరువాత కూడా రెండుసార్లు మున్సిపల్ నోటీసులు వెళ్లినా పనులు మాత్రం ఆగడం లేదు.. కొంతమంది స్థానిక నాయకులు ఓ పార్టీకి చెందిన లీడర్లు సైతం రాత్రి వేళల్లో దగ్గర ఉండి మరి పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పురపాలిక ఏం చేస్తుంది..? ఎందుకు వేడుక చూస్తుంది.. మున్సిపల్ కమిషనర్ సునీత సీరియస్ గా ఎందుకు స్పందించడం లేదు.. అనే విమర్శలు పెరుగుతున్నాయి. ఒకసారి ఈ సమస్య గురించి చెప్పుకుంటే..

**ఇదీ అక్రమ నిర్మాణం..**

పట్టణంలోని కమ్మదనం కూడలిలో 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన యమ్మీ హొటల్ పక్కనే మూడు అంతస్తుల భవన నిర్మాణం నడికూడ భార్గవి పేరిట నిర్మాణం అవుతుంది. మున్సిపల్ నుంచి ఈ భవనానికి ఎలాంటి అనుమతి లేదు. నాలా కన్వర్షన్ కూడా అయిందా లేదా అన్నది సందేహమే. కానీ దర్జాగా ఎలాంటి అనుమతులు లేకుండా దీని నిర్మాణం రాత్రి పగలు తేడా లేకుండా జరిగిపోతుంది. సామాన్యులు అయితే రోడ్ల మీదికి వచ్చిన మెట్లను కూడా తొలగించి తమ సత్తా చూపే మున్సిపల్ అధికారులు ఇంత పెద్ద భవనం అక్రమంగా నిర్మాణం జరుగుతుంటే ఎందుకు వేడుక చూస్తున్నారు.. అన్నది ప్రశ్న. గతంలో దీనిపై పలు మీడియాలో ద్వారా కథనం ఇవ్వగా పురపాలిక సిబ్బంది నోటీసులు ఇచ్చి చేయి దులుపుకున్నారు. తిరిగి ప్రస్తుతం యధావిధిగా పనులు రాత్రిపూట కొనసాగుతున్నాయి. దీనిపై మాత్రం ఎవరు స్పందించడం లేదు.

**తాజాగా ఇలా..**

ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ ద్వారా రెండుసార్లు నోటీసులు అందినా సరే ఎలాంటి బెరుకు లేకుండా ఇక్కడ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. భవన కార్మికులను పెట్టి రాత్రి వేళల్లో యధావిధిగా పనులను కొనసాగిస్తున్నారు. ఓ పార్టీకి చెందిన నాయకుల పర్యవేక్షణలో ఇది సిబ్బంది దృష్టిలో ఉన్నప్పటికీ ఏమాత్రం స్పందించడం లేదు. కొందరు నాయకులు కాపు కాస్తు ఇక్కడే ఉండి పరోక్షంగా తమ సహకారాన్ని అందిస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత పట్టించుకోకపోవడంపై పట్టణంలో అన్ని వర్గాల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఆమెను వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. విధి నిర్వహణను పక్కదారి పట్టిస్తున్నందుకు ఆమెపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నత అధికారులు దృష్టి పెట్టి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఇదేం నీతి మేడం..?**

మున్సిపాలిటీ నిబంధనలు అందరికీ ఒకేలా ఉండాలి.. కానీ ఇక్కడ అధికారుల ఇష్టారాజ్యం కొనసాగుతుంది. పెద్దవాళ్లకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ చిన్న వాళ్లను టార్గెట్ చేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదనీ ఇదేమి నీతి మున్సిపల్ కమిషనర్ అంటూ పదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణి ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలి. లేదంటే అందరికీ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలి. ప్రజలు చైతన్యవంతులై అధికారులకు బుద్ధి చెప్పాలి. తమ నిర్మాణాలకు ఎవరైనా అడ్డువస్తే వెంటనే అడ్డుకోవాలి. అప్పుడే వీళ్ళు నిజాయితీగా పనిచేయడం ప్రారంభిస్తారు. షాద్ నగర్ మాజీ కౌన్సిలర్ శ్రావణి డిమాండ్ చేశారు. మొత్తం పట్టణంలో ఇలాగే చేస్తూ ప్రభుత్వ నిబంధన పక్కన పెడుతూ అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇవ్వండి పీడా పోతుంది అని శ్రావణి సంచలనం వ్యాఖ్యలు చేశారు. కమిషనర్ అడ్డగోలు వ్యవహారంపై కలెక్టర్ కు సాక్షదారులతో సహా ఫిర్యాదు చేస్తానని శ్రావణి హెచ్చరించారు. ఇంకా అనేక రుసువులను బయటపెడతానని ఆమె అన్నారు

## ఏన్కూర్ మండలంలో పర్యటించిన గిరిబాబు





**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ మండలంలోని రేపల్లెవాడ గ్రామ నివాసి అయిన బానోత్ బాలాజీ అనారోగ్యం తో మృతి చెందగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అనంతరం నాచారం గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చీదర వినోద్ తండ్రి, చీదర రామారావు గారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు భుక్యా వినోద్ కుమార్, భుక్యా ధర్మా నాయక్, షేక్ బాజీ, షేక్ చాంద్ పాషా, కడియాల సుధాకర్, రాచబంటి వీరభద్రం, శివకృష్ణ, షేక్ యాకుబ్, గుగులోత్ మజీలాల్, దారావత్ శంకర్, షేక్ షరీఫ్, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఆమీన్పూర్ లోని బంధంకొమ్ము రహదారి విస్తరణ పనులు.



**23 అక్టోబర్ , ఆమీన్పూర్. సామాన్యుడి అస్త్రం.** మెయిన్ :ఆమీన్పూర్ లోని బంధంకొమ్ము రహదారి పూర్తిగా పాడవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి గాను ఆ రహదారి విస్తరణకు 45 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులతో కలిసి రహదారులను పరిశీలించడం జరిగింది. అనంతరం రహదారి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అని అధికారులను ఆదేశించడం జరిగింది. విస్తరించిన రహదారులతో మెరుగైన రవాణా సౌకర్యం ప్రజలకు అందుబాటులోకి వస్తుంది అని ఆయన తెలిపారు.

## మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం

**గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి**

**వరంగల్ :** మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు బుదవారం మీడియా తో మాట్లాడుతూ మంత్రి కూతురు సుస్మిత పటేల్ సీఎంపై వేము నరేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలనును ఆయన తీవ్రంగా ఖండించారు. వేమునరేందర్ రెడ్డి ఈస్ట్ లో పోటీ చేయలేదు వెస్ట్ లో పోటీ చేసినారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ సికేం హాస్పిటల్లో జన్మించినాడు అతనికి 50 సంవత్సరాలు వరంగల్ లో ఇల్లు ఉన్నది వారి తల్లిదండ్రులు తూర్పులో సంబంధాలు ఉన్నాయి సీఎం మంత్రి కొండా సురేఖకు సహకరించడం లేదా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొండల్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం తమ్ములకు గన్మెన్లు ఉంటే తప్పులేదు ఎక్స్ ఎమ్మెల్సీ త్రీ ప్లస్ త్రీ గన్మెన్లు సీఎం కనిపించలేదా సుమంత్ మంత్రి ఇంట్లో ఉంటే పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్ళినప్పుడు పోలీసులు ఉండగా మంత్రి సుమంత్ మీడియా సాక్షిగా తన కారులో తీసుకొని వెళ్లడం సుమంత్ ఆగన్ను అది బయటికి తెలియాలని డిమాండ్ చేసారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్, డాక్టర్ మేడిపల్లి సత్యం,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.. రైతులు తమ మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని బయట మధ్య దళారీల కంటే రాష్ట్ర ప్రభుత్వం

# భూ భారతి చట్టంపై జీపివోలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి





**జగిత్యాల :** భూ భారతి చట్టం పై జీపివో లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయం లో జీపివో లకు భూ భారతి చట్టంపై శిక్షణ, అవగాహన, విధి నిర్వహణ బాధ్యతలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి రెవెన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి (జీపివో) ఉంటారని తెలిపారు. గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరి యు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూ టేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపా రు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివో లకు వివరించారు.అలాగే జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం,నీరు,ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణ తోపాటు, కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరి యా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదికలో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసా ధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని, ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, ఉన్నతాధికారు లకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు. జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు. ఆనంతరంఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవెన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించా రు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.అలసత్వం చూపకుండా నిబద్దత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు.రెవెన్యూ సెక్షన్ల పై పూర్తి పట్టు ఉండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూగ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోల దేనని పేర్కొన్నారు.భూ భారతి చట్టం,సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు.రెవెన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు. గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటు వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు. గ్రామా ల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోల దేనని తెలిపారు.చట్టాలను ఉపయోగించే సందర్బంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్,సంబంధిత అధికారులు,జీపివో లు, తదితరులు పాల్గొన్నారు..

# జామాకులతో టీ తాగితే కొలెస్ట్రాల్ తగ్గుతుంది




హైపర్ కొలెస్టెరోలేమియా అని పిలిచే హై కొలెస్ట్రాల్ రక్తంలో అధిక స్థాయిలో కొలెస్ట్రాల్‌ని సూచిస్తుంది. ఇది ధమనుల్లో ఫలకం ఏర్పడేలా చేస్తుంది. దీంతో ధమనుల్లో రక్త ప్రవాహం అడ్డుకుంటుంది. గుండెపోటు, స్ట్రోక్, ఇతర గుండె సమస్యలు హై కొలెస్ట్రాల్ కారణమవుతుంది. దీంతోపాటు హై బ్లడ్ షుగర్, హైపర్గ్లైసీమియా రక్తంలో ఎక్కువ గ్లూకోజ్ ఉండడం వల్ల వచ్చే సమస్య. ఇది తరచుగా ఇన్సులిన్ తగినంతగా లేకపోవడం వల్ల వస్తుంది. దీని కారణంగా దాహం పెరగడం, ఎక్కువగా మూత్ర విసర్జన, అలసట, చికిత్స చేయకపోతే, గుండె, కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. అయితే, ఇన్ని ప్రమాదాలకి కారణమయ్యే హై కొలెస్ట్రాల్, బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేసేందుకు జామాకులు బాగా హెల్ప్ చేస్తాయి. ఈ సమస్యలననింటినీ దూరం చేసేందుకు జామాకుల్ని ఎలా వాడాలో తెలుసుకోండి. జామాకులు సాంప్రదాయ వైద్యంలో ఎన్నో విధాలుగా ఉపయోగడపతాయి. రక్తంలో షుగర్ లెవల్స్ సపోర్ట్ చేయడం దగ్గర్నుంచీ జీర్ణక్రియ మెరుగ్గా మారడం వరకూ ఇలా ఎన్నో లాభాలు ఉన్నాయి. వీటిని మనం టీలా చేసి తీసుకోవచ్చు. నేరుగా నమిలి తినొచ్చు. ఇందులో విటమిన్ సి, పాలీఫెనాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ మన శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని మనం టీలా చేసుకుని తాగడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. వీటితో టీని ఎలా చేయాలి. దానికి కావాల్సిన పదార్థాలు ఏంటో తెలుసుకోండి. ముందుగా జామాకుల్ని శుభ్రంగా కడగాలి. ఓ గ్లాసు నీటిలో జామాకుల్ని వేయండి. కనీసం 10 నిమిషాల పాటు మరిగించండి. ఇది మంచి డీకాషన్‌లా తయారవుతుంది. ఇది చల్లారక అందులో మీకు నచ్చితే కొద్దిగా తేనె, నిమ్మరసం కలిపి ఉదయాన్నే పరగడపున తాగాలి. దీని వల్ల చాలా ఎన్నో సమస్యల్ని దూరం చేయొచ్చు. ఉదయాన్నే టీ, కాఫీలు తాగే వారు వాటి బదులు ఇలాంటి ఓ హెర్బల్ టీతో తయారుచేసి తాగితే ఎన్నో మరెన్నో లాభాలుంటాయి. జామాకులు హై కొలెస్ట్రాల్ తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. దీనికి కారణం జామాకుల్లోని సోల్యూబుల్ ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, క్వార్సెటిన్ వంటి గుణాలు. జామాకుల్ని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంతేకాకుండా, దీనిని తీసుకోవడం వల్ల హైబీపి కూడా తగ్గుతుంది. ఈ రెండు అతి పెద్ద సమస్యలు దూరం కావడడంతో వీటి కారణంగా వచ్చే మరెన్నో హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా దూరమవుతాయి. జామాకుల్లో తాగడం వల్ల హై బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవ్వడానికి హెల్ప్ అవుతాయి. దీనికోసం జామాకుల్లోని ఫ్లేవనాయిడ్స్, టానిన్స్ వంటివి ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి ఆహారం తిన్న తర్వాత షుగర్ అబ్జార్బ్ కాకుండా చేస్తాయి. దీనిని టీలా చేసుకుని తాగితే మంచి హెర్బల్ టీలా పనిచేసి బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. అంతేకాకుండా ఇందులో విటమిన్ ఎ ఉంటుంది. దీని వల్ల స్కిన్ హెల్త్ బాగుంటుంది. ఇమ్యూనిటీ పెరుగుతుంది. జామాకుల్లో ఫ్లేవనాయిడ్స్, టాన్సిన్స్ కారణంగా రెటీనా హెల్త్ బాగుంటుంది. ఇందులోని కెరోటినాయిడ్స్ కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది. దీనికి కారణం ఇందులోని ఫ్లేవనాయిడ్స్, టాన్సిన్స్ ఫ్రీ రాడికల్స్‌ని వల్ల వచ్చే సమస్యల్ని దూరం చేస్తాయి. వీటితో పాటు కళ్ళు డ్రైగా, వయసు తాలుకూ వచ్చే కంటి దృష్టి సమస్యలు తగ్గుతాయి. అలానే కాకుండా లేత జామాకుల్ని నమిలితే చిగుళ్ల వాపు, పంటినొప్పి, దుర్వాసనలు తగ్గుతాయి. అంతే కాకుండా జీర్ణక్రియ మెరుగవుతుంది. జామాకుల్ని పేస్టులా చేసి మనం ప్యాక్ వేసినప్పుడు గాలు తగ్గుతాయి. చర్మ సమస్యలు తగ్గుతాయి. జామాకుల్ని తీసుకోవడం వల్ల ఈ లాభాలే కాకుండా అలర్జీలు తగ్గుతాయి. దగ్గు నుండి రిలాక్స్ అవుతారు. వాతావరణంలో తేమ పెరగడం వల్ల వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యల్ని కూడా ఈ జామాకుల టీ దూరం చేస్తుంది. సమస్య ఉన్నప్పుడు మెడిసిన్ వాడకుండానే ఇలాంటి మూలికల్ని తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయి. మన చుట్టూ ఉండే జామాకుల్ని తీసుకోవడం ఎన్నో లాభాలు ఉంటాయి.

## ఆరోగ్యానికి ఆరెంజ్.. ఇంకా అనేక ప్రయోజనాలు..!



ఆరెంజ్ – విటమిన్–సి శక్తి కేంద్రం రుచికరమైన ఆరెంజ్‌లు కేవలం తీపిదనం కోసం మాత్రమే కాదు, అవి అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పోషకాల నిధి. ఈ సిట్రస్ పండులో ముఖ్యంగా విటమిన్–సి పుష్కలంగా ఉంటుంది, ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తోడ్పడుతుంది. కొల్లాజెన్ అనేది చర్మానికి దృఢత్వాన్ని, స్థితిస్థాపకతను ఇచ్చే ముఖ్యమైన ప్రోటీన్. ఆరెంజ్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చర్మాన్ని మరింత ఆరోగ్యంగా, కాంతివంతంగా, యవ్వనంగా ఉంచుకోవచ్చు. చర్మ సమస్యలకు సహజ పరిష్కారం విటమిన్–సి కొల్లాజెన్‌కు సహాయం చేయడమే కాకుండా, ఆరెంజ్‌లలోని సహజమైన యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు చర్మానికి మేలు చేస్తాయి. ఈ గుణాలు మొటిమలు, మంట వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. ఇది కాకుండా, ఒక అధ్యయనం ప్రకారం రోజుకు ఒక ఆరెంజ్ తినడం వల్ల ఒత్తిడి స్థాయిలు 20% వరకు తగ్గుతాయని తేలింది. తద్వారా మానసిక ప్రశాంతతకు, చర్మంపై ఒత్తిడి ప్రభావం తగ్గడానికి కూడా దోహదపడుతుంది. గర్భిణులు, జీర్ణక్రియకు మేలు ఆరెంజ్‌లు గర్భిణులకు చాలా అవసరమైన పోషకాలను అందిస్తాయి, ముఖ్యంగా ఫోలేట్ వంటివి. ఫోలేట్ గర్భంలో ఉన్న శిశువు యొక్క సరైన అభివృద్ధికి చాలా కీలకం. అంతేకాకుండా, ఈ పండులో అధికంగా ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ మెరుగైన మొత్తం ఆరోగ్యానికి పునాది వేస్తుంది. చక్కెర, కొలెస్ట్రాల్ నియంత్రణలో ఆరెంజ్ పాత్ర ఆరెంజ్‌లలో ఉండే ఫైబర్ (పీచుపదార్థం) కేవలం మలబద్ధకానికే కాక, రక్తంలో చక్కెర స్థాయిలను, చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి మంచిది. అలాగే, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఆరెంజ్‌లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల కోసం రోజువారీ ఆహారంలో ఆరెంజ్‌లను భాగం చేసుకోవడం మంచిది.

## ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌ను ఇలా గుర్తించాలి



ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ అంటే ఊపిరితిత్తులు వాపుకు గురవడం లేదా బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగస్ వంటి సూక్ష్మజీవులు కారణంగా ఇన్ఫెక్షన్ కలిగిన పరిస్థితి. వైద్య నిపుణులు చెబుతున్నట్లు, ఈ ఇన్ఫెక్షన్ ఊపిరితిత్తుల సక్రమ పనితీరును ప్రభావితం చేస్తుంది. అలాగే శ్వాస సమస్యలు, అలసట, తేలికపాటి నుండి తీవ్రమైన జ్వరం వంటి లక్షణాలను కలిగిస్తుంది. వృద్ధులు, చిన్నపిల్లలు, మధుమేహం లేదా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ఎక్కువగా ప్రభావితులవుతారు. ధూమపానం చేసే వారు, కలుషిత గాలిలో ఎక్కువగా ఉండే వారు, జలుబు లేదా ఫ్లూ వచ్చిన వ్యక్తులు కూడా ఈ ఇన్ఫెక్షన్‌కి ఎక్కువగా బాధపడతారు. అసలు కారణాలు ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. జలుబు, ఫ్లూ లేదా ఇతర శ్వాసకోశ సమస్యల సమయంలో ఊపిరితిత్తులకు చేరే బ్యాక్టీరియా, వైరస్‌లు ప్రధాన కారణాలు. బలహీనమైన రోగనిరోధక శక్తి, ధూమపానం, దీర్ఘకాలిక దగ్గు, గొంతు సమస్యలు ఉన్నవారికి ఇన్ఫెక్షన్‌కి ప్రమాదం ఎక్కువ. మధుమేహం, గుండె జబ్బులు, ఉబ్బసం వంటి వ్యాధులున్నవారిలో ఇన్ఫెక్షన్ తీవ్రంగా వస్తుంది. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

## రోజూ అంజీర తింటే శరీరంలో జరిగే పరిణామాలు



రెగ్యులర్‌గా పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఒక్కో పండుతో ఒక్కో ప్రయోజనం ఉంటుంది. అందుకే అన్ని రకాల ఫ్రూట్స్ తప్పనిసరిగా తినాలని సూచిస్తుంటారు వైద్యులు. అందులో ఎక్కువ మంది సూచించేది అంజీర. దీన్ని ఇంగ్లీష్ లో ఫిగ్ అని పిలుస్తారు. చూడడానికి చాలా చిన్నగా కనిపించే ఈ పండు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. నిజానికి ఎన్నో ఏళ్లుగా పవర్ ఫుల్ డైట్ ఫాలో అవుతున్న వారి ఛార్ట్ లో తప్పకుండా ఉండి తీరుతుంది ఈ అంజీర. పచ్చిగా తిన్నా, ఎండిన తరవాత తిన్నా సరే అందులోని పోషకాలు సరైన విధంగా శరీరానికి అందుతాయి. రోజువారీ డైట్ లో అంజీరని యాడ్ చేసుకుంటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలు పొందవచ్చు. మరి అంజీర వల్ల ఎలాంటి ప్రయోజనాలు అందుతాయి. సాధారణంగా ఫైబర్ అధికంగా ఉండే ఫుడ్స్ తీసుకున్నప్పుడు జీర్ణం త్వరగా అవుతుంది. డైజేషన్ సిస్టమ్ బాగుంటుంది. ఈ విషయంలో అంజీర ఎంతో ఉపయోగపడుతుంది. ఎందుకంటే అంజీరలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ ఫైబర్ కారణంగా మోషన్ ఫ్రీగా అవడంతో పాటు మలబద్ధకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉండడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుంది. రెగ్యులర్ గా అంజీర తినడం వల్ల బాడీ డిటాక్స్ అవడంతో పాటు గట్ హెల్త్ కూడా మెరుగవుతుంది. అంజీరలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. వీటితో పాటు పొటాషియం ఉంటుంది. ఈ పొటాషియం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అదే సమయంలో బ్లడ్ ప్రెజర్ కూడా కంట్రోల్ అవుతుంది. ఫలితంగా హార్ట్ అటాక్, స్ట్రోక్ లాంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. అంజీరలో ఫినాలిక్ కంపౌండ్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రక్త సరఫరాని మెరుగ్గా ఉంచుతాయి. చాలా మంది బరువు తగ్గడానికి రకరకాల డైట్ ఫాలో అవుతుంటారు. ఎలాంటి డైట్ ఫాలో అయినా సరే అందులో తప్పనిసరిగా అంజీర ఉండేలా చూసుకోవడం చాలా మంచిది. వెయిట్ మేనేజ్ మెంట్ లో ఇది ఎంతో బాగా తోడ్పడుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా ఉండడం వల్ల చాలా త్వరగా కడుపు నిండినట్టు అవుతుంది. ఫలితంగా అనారోగ్యకరమైన ఆకలి తగ్గుతుంది. ఇదే బరువు తగ్గడానికి సహకరిస్తుంది. అయితే ఇక్కడ కచ్చితంగా గమనించాల్సిన విషయం ఏంటంటే...అంజీర ఆరోగ్యానికి మంచిదే అయినా మోతాదు ఎంత తీసుకుంటున్నారు అనేది చాలా ముఖ్యం. మరీ అతిగా వీటిని తినకూడదు. ఎండు అంజీర పండ్లు తినడం వల్ల వెయిట్ మేనేజ్ మెంట్ సరైన విధంగా ఉంటుంది. ముఖ్యంగా మెటబాలిజం మెరుగవడంలో సహకరిస్తుంది. ఎముకల బలానికి కూడా అంజీర ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఎముకలు ఆరోగ్యంగా ఉండడానికి ఈ మూడు మినరల్స్ చాలా అవసరం. రోజూ అంజీర తినడం వల్ల బోన్ డెన్సిటీ పెరుగుతుంది. అంతే కాదు. ఎముకలకు సంబంధించిన వ్యాధులు, సమస్యలు రాకుండా ఉంటాయి. స్కెలిటల్ స్ట్రక్చర్ మెరుగ్గా ఉంటుంది. పైగా మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. అంజీరకి గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ. అంటే..వీటిని తిన్నప్పుడు రక్తంలో షుగర్ ఎక్కువ మొత్తంలో విడుదల కాదు. అంటే బ్లడ్ షుగర్ లెవెల్స్ అమాంతం పెరగవు. పైగా ఫైబర్ కూడా ఉండడం వల్ల చాలా నెమ్మదిగా షుగర్ విడుదలవుతుంది. అంతే కాదు. కొన్ని అధ్యయనాల ప్రకారం అంజీర ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. అందుకే డయాబెటిస్ ఉన్న వారు రెగ్యులర్ గా అంజీర తీసుకుంటే బెటర్. కాకపోతే మోతాదు విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలి. చాలా మంది సంతాన సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్ గా అంజీర తీసుకుంటే ఈ సమస్యలు తగ్గిపోతాయి. అందుకు కారణం ఏంటంటే..అంజీరలో జింక్, మెగ్నీషియం, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి హార్మోన్ ఉత్పత్తికి సహకరిస్తాయి. అంతే కాకుండా పునరుత్పత్తి వ్యవస్థను మెరుగుపరుస్తాయి. కేవలం మహిళల్లోనే కాదు. పురుషుల్లోనూ ఫర్టిలిటీ సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది. ఇక ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, ఇ, సి అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడతాయి. రెగ్యులర్ గా అంజీర తీసుకుంటే చర్మం ఆరోగ్యకరంగా మారుతుంది. మొటిమలు, పిగ్మంటేషన్ లాంటివీ తగ్గుతాయి. ఎలాంటి ఇన్ఫెక్షన్స్ నుంచి అయినా వీటిలోని పోషకాలు కాపాడతాయి. అందులో యాంటీ మైక్రోబయల్, యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలుంటాయి. ఒకటి లేదా రెండు ఎండు అంజీరాలు తీసుకోవాలి. వాటిని నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపున వాటిని తీసుకోవాలి. వీటిని నేరుగా కూడా తినవచ్చు. లేదా సలాడ్స్ లో కలిపి తినాలి. మరో రకంగా కూడా వీటిని తీసుకోవచ్చు. పాలల్లో అంజీర వేసి బాగా మరిగించాలి. ఈ పాలను నిద్రపోయే ముందు తీసుకుంటే హాయిగా నిద్ర పట్టడంతో పాటు జీర్ణ శక్తి కూడా మెరుగవుతుంది. డిసర్ట్స్ తయారు చేసినప్పుడు అందులో రిఫైన్డ్ షుగర్ వాడే బదులుగా అంజీర వేస్తే చాలా మంచిది. ఇది నేచురల్ స్వీట్ నర్ లా పని చేస్తుంది. ఎండు అంజీరాలో షుగర్ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఒకటి లేదా రెండుకు మించి తినకూడదు.

# 'నాగబంధం' విడుదల ఎప్పుడంటే...!



అభిషేక్ నామా నాగబాంధం–ది సీక్రెట్ ట్రెజర్ అనే పాన్–ఇండియా పౌరాణిక సాహసం ప్రాజెక్ట్ ని ప్రకటించారు. విరాట్ కర్నా ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం పురాతన ఇతిహాసాలు మరియు ఆధ్యాత్మిక రహస్యాలలో పాతుకుపోయిన గ్రిప్పింగ్ ప్రయాణంలో ప్రేక్షకులను తీసుకుంటుంది. తాజాగా ఇప్పుడు లేటెస్ట్ రిపోర్ట్స్ ప్రకారం, ఈ సినిమాని మార్చి 19న ఉగాది సందర్భంగా విడుదల చేయటానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. నభా నటేష్ మరియు ఈశ్వర్య మీనన్ ఈ సినిమాలో మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, మరియు దీ.ా. అవినాష్ కీలక పాత్రలో నటిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సహకారంతో నిక్ స్టూడియో కింద కిషోర్ అన్నపు రెడ్డి ఈ చిత్రాన్ని గొప్ప స్థాయిలో నిర్మించారు. సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ, అభే సంగీతం, కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్, సంతోష్ కామిరెడ్డి ఎడిటింగ్. అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మరియు మలయాళంలో ఏకకాలంలో విడుదలకు సిద్ధంగా ఉంది.



# 'కే-ర్యాంప్' బ్లాక్ బస్టర్ టూర్ వివరాలు

జైన్స్ నాని దర్శకత్వంలో టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బావరం ప్రధాన పాత్రలో నటించిన 'కె–ర్యాంప్' అక్టోబర్ 18న గ్రాండ్ దీపావళి సందర్భంగా విడుదల అయ్యింది. ఈ సినిమా విడుదలైన అన్ని చోట్ల మిక్స్ రివ్యూస్ ని అందుకుంటుంది. తాజాగా ఇప్పుడు మూవీ మేకర్స్, ఈ రోమ్–కామ్ ఎంటర్టైనర్ యొక్క బ్లాక్ బస్టర్ టూర్ వివరాలని వెల్లడించారు. అక్టోబర్ 22న నెల్లూరు మరియు కడపలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రంలో యుక్తి థారెజా మహిళా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాయి కుమార్, నరేష్ విజయకృష్ణ, కమ్నా జెత్మలానీ, మురళీధర్ గౌడ్, వెన్నెలా కిషోర్, సీత మరియు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని చైతన్ భర్ద్వాజ్ స్వరపరిచారు. హస్యా సినిమాలు మరియు రుద్రాన్ష్ సెల్యులాయిడ్ కింద రాజేష్ దండా మరియు శివ బొమ్మక్కు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# సంక్రాంతికి వినోదాల విందు

తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హీరో నవీన్ పొలిశెట్టి మరో ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'అనగనగా ఒక రాజు'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు.తాజాగా ఈ చిత్రం నుండి దీపావళి ప్రత్యేక ప్రోమో విడుదలైంది. నవ్వుల టపాసులను తలపిస్తున్న ఈ ప్రోమో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.2026 సంక్రాంతికి ప్రేక్షకులకు నవ్వులతో నిండిన అసలైన పండుగకు హామీ ఇచ్చేలా ఈ ప్రోమో ఉండటం విశేషం.రెండు నిమిషాల ఇరవై ఎనిమిది సెకన్ల నిడివితో రూపొందిన ఈ దీపావళి ప్రోమో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. అతి కొద్దిమంది మాత్రమే నిమిషంలో ఇంతటి వినోదాన్ని పంచగలరు. అభిమానులు దీనిని 'ఒక నవ్వుల అల్లరి', 'వినోదాల విందు', 'అసలైన పండుగ సినిమా' అని పిలుస్తున్నారు.హాస్యం తాజాదనంతో ఉండి ప్రేక్షకులను మెప్పించే కథలను ఎంచుకోవడంలో నవీన్ మరోసారి తన నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు. ప్రేక్షకుల ఉత్సాహాన్ని మరింత పెంచుతూ.. ఈ భారీ అంచనాలున్న చిత్రం నుండి మొదటి గీతం త్వరలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సంక్రాంతి కానుకగా 2026 జనవరి 14న విడుదల కానున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన దీపావళి ప్రోమో ఆ అంచనాలను రెట్టింపు చేసి, అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లలో ఒకటిగా ఈ చిత్రాన్ని నిలిపింది.



## స్పోర్ట్స్

# రెండు బిగ్ మ్యాచ్‌లపై టీమ్ఇండియా 'గురి'వారం!

గురువారం.. ప్రతి వారంలో వచ్చే రోజే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. ఇది భారత క్రికెట్ అభిమానులకు అత్యంత కీలకమైన రోజు. చావోరేవోలాంటి రెండు మ్యాచులపై గురి పెట్టాల్సిన రోజు. ఎందుకు ఇంత ఉపోద్ఘాతం అంటారా? అయితే, ఆ రెండు మ్యాచులు ఏంటి? ఎందుకు అంత కీలకమో ఓ లుక్కేద్దామా మరి..

ఓడితే సిరీస్‌తోపాటు..

ప్రస్తుతం భారత పురుషుల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. తొలుత మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగింది. ఇప్పటికే పెర్త్ వేదికగా జరిగిన మొదటి పోరులో టీమ్ఇండియా ఓడింది. ఇక సిరీస్‌ను కోల్పోకుండా సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో గెలవడం అత్యంత కీలకం. కేవలం సిరీస్ గురించి మాత్రమే కాకుండా.. ఇద్దరు స్టార్ ప్లేయర్ల ఆటతీరుపైనా అభిమానులు, విమర్శకులు దృష్టి సారించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే తొలి మ్యాచ్‌లో ఆ ఇద్దరు ఘోరంగా విఫలమయ్యారు. ఇక రెండో మ్యాచ్‌లో ఎలా ఆడతారో చూడాలి. ఇంకా అర్థం కాలేదా? ఆ ఇద్దరు ప్లేయర్లు ఎవరో తెలుసా? మన స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో ఆడిన తొలి వన్డే కూడా ఇదే. ఈ మ్యాచ్‌లో విరాట్ డకౌట్ కాగా.. రోహిత్ 8 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు రెండో వన్డేలో రోహిత్ శర్మను రిప్లేస్ చేస్తారనే వార్తలూ వస్తున్నాయి. యశస్వి జైస్వాల్‌తో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఎక్కువ సమయం మాట్లాడటమే దానికి కారణమంటూ తెలుస్తోంది. అయితే, అతడిని పక్కన



పెట్టే అవకాశాలు చాలా తక్కువేనని భారత బ్యాటింగ్ కోచ్ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ఒక్క మ్యాచ్‌తోనే సీనియర్ల ప్రదర్శనను అంచనా వేయడమూ కరెక్ట్ కాదు. అయితే, తుది జట్టులో కుల్‌దీప్ యాదవ్‌కు చోటు కల్పించాలనేవారూ లేకపోలేదు. మరి ఎవరిని తప్పిస్తారనేది ఆసక్తికరమే.

అడిలైడ్ వేదికగా ఉదయం 9 గంటలకు భారత్ – ఆసీస్ మ్యాచ్ ప్రారంభం

స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ ఓటీటీలో ప్రత్యక్ష ప్రసారం

భారత్ తుది జట్టు (అంచనా): రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, సుందర్/కుల్‌దీప్, నితీశ్ కుమార్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్

అసలు ప్రమాదం ఇదే..

మెన్స్ క్రికెట్‌లో రేపటి మ్యాచ్‌ను ఓడినా పెద్ద నష్టమేం ఉండదు. కాకపోతే ఓ సిరీస్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. అదే మహిళల క్రికెట్‌లో మాత్రం 'ట్రోఫీ' దక్కే ఛాన్స్‌ను మిస్ చేసుకున్నట్లే అవుతుంది. ఎందుకంటే సెమీస్‌కు చేరుకోవాలంటే ఇక్కడ్నుంచి మిగిలిన రెండు మ్యాచులూ భారత మహిళా జట్టుకు గెలవడం అత్యంత కీలకం. టాప్ – 4లో స్థానం కోసం న్యూజిలాండ్ కూడా ఈ రేసులో ఉంది. గురువారం రోజున కివీస్‌తోనే టీమ్ఇండియా తలపడాల్సి ఉంది. ఇందులో గెలిస్తే పెద్దగా ఇబ్బందుల్లేకుండానే సెమీస్‌కు భారత్ చేరుకుంటుంది. చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించడం పెద్ద కష్టమేం కాదు. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సెమీస్‌కు అర్హత సాధించాయి. ప్రస్తుతం భారత్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), న్యూజిలాండ్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), శ్రీలంక (6 మ్యాచుల్లో 4 పాయింట్లు) నాలుగో బెర్తు కోసం పోటీపడుతున్నాయి. బంగ్లా, పాక్ ఇప్పటికే ఎలిమినేట్ అయిపోయాయి. ఒకవేళ న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైనా.. భారత్ తన చివరి మ్యాచ్‌లో బంగ్లాను ఓడిస్తే చాలు సెమీస్‌కు చేరుతుంది. మరోవైపు కివీస్ చివరి పోరు ఇంగ్లాండ్‌తో ఉంది. ఆ జట్టును ఓడించడం అంత సులువేం కాదు.

నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా భారత్ – న్యూజిలాండ్ మ్యాచ్

మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం

స్టార్‌స్పోర్ట్స్ ఛానళ్లు, హాట్‌స్టార్ ఓటీటీల్లో ప్రత్యక్ష ప్రసారం

భారత తుది జట్టు (అంచనా): ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్

## లెఫ్టినెంట్ కల్నల్‌గా నీరజ్ చోప్రా



న్యూఢిల్లీ: భారత మేటి జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం దక్కింది. జావెలిన్ సూపర్ స్టార్ నీరజ్ చోప్రాకు భారతీయ ఆర్మీలో గౌరవప్రదమైన లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందజేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఆయన్ను ఆ ర్యాంక్‌తో సన్మానించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరజ్ చోప్రా కుటుంబం కూడా ఈ ఈవెంట్‌ను ప్రత్యక్షంగా వీక్షించింది. పట్టుదలకు, దేశభక్తికి నీరజ్ చోప్రా నిదర్శనమని రాజ్‌నాథ్ అన్నారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం నీరజ్ చోప్రా నియామకం ఏప్రిల్ 16వ తేదీన జరిగింది. జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్‌గా నయిబ్ సుబేదార్ ర్యాంకుతో నీరజ్ చోప్రా 2016 ఆగస్టులో భారతీయ సైన్యంలో చేరారు. నీరజ్ చోప్రాకు గతంలో పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న , అర్జున అవార్డులు దక్కాయి. పరమ విశిష్ట సేవా మెడల్, విశిష్ట సేవా మెడల్ కూడా ఆయన గెలుచుకున్నారు. 2020లో టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2023 వరల్డ్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాడు. ఏషియన్, కామన్‌వెల్త్ గేమ్స్‌తో పాటు డైమండ్ లీగ్‌ల్లోనూ అతను స్వర్ణ పతకాలు గెలుచుకున్నాడు. నీరజ్ చోప్రా తన జావెలిన్‌ను అత్యుత్తమంగా 90.23 మీటర్ల దూరం విసిరి రికార్డు సృష్టించాడు. నీరజ్ సాధించిన విజయాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ కీర్తించారు. రాబోయే తరాలకు ఇన్‌స్పిరేషన్‌గా ఆయన నిలుస్తారన్నారు.

## చిత్తుగా ఓడిన ఆఫ్ఘనిస్తాన్.. జింబాబ్వే చారిత్రక విజయం



స్వదేశంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో జింబాబ్వే ఘన విజయం సాధించింది. ఇన్నింగ్స్ 73 పరుగుల తేడాతో పర్యాటక జట్టును చిత్తుగా ఓడించింది. 12 ఏళ్ల తర్వాత జింబాబ్వే గెలిచిన తొలి టెస్ట్ మ్యాచ్ ఇది. మూడు రోజుల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో జింబాబ్వే అన్ని విభాగాల్లో సత్తా చాటింది. బౌలర్లు రెండో ఇన్నింగ్స్‌ల్లో ఆఫ్ఘనిస్తాన్ కనీసం 200 స్కోర్ కూడా చేయనివ్వలేదు. బ్యాటర్లు ఒకే ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసి సత్తా చాటారు. ఓపెనర్ బెన్ కర్రన్ కెరీర్‌లో తొలి సెంచరీతో కదంతొక్కాడు. సికందర్ రజా అర్ధ సెంచరీతో రాణించాడు. నిక? వెల్చ్ 49 పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. పేసర్ బ్రాడ్ ఈవాన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఆఫ్ఘనిస్తాన్ పతనాన్ని శాశించాడు. ముజరబానీ 3 వికెట్లతో రాణించాడు. రెండో ఇన్నింగ్స్‌లో రిచర్డ్ నగరవ 5 వికెట్లతో చెలరేగాడు. ముజరబానీ ఈ ఇన్నింగ్స్‌లోనూ రాణించి 3 వికెట్లు తీశాడు. ఈ మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు ఒకే ఒక సానుకూల అంశం ఉంది. పేసర్ జియా ఉర్ రెహ్మాన్ 7 వికెట్లతో చెలరేగాడు. ఆఫ్ఘన్ స్టార్ బ్యాటర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (37, 9) ఇబ్రహీం జద్రాన్ (19, 42) పెద్దగా రాణించలేకపోయారు. అయినా తొలి ఇన్నింగ్స్‌లో గుర్బాజ్, రెండో ఇన్నింగ్స్‌లో జద్రానే టాప్ స్కోరర్లు కావడం విశేషం. కెప్టెన్ హష్మతుల్లా షాహీది (7, 7) రెండు ఇన్నింగ్స్‌ల్లో నిరాశపరిచాడు. రెండో ఇన్నింగ్స్‌లో బషీర్ షా (32) ఓ మోస్తరు స్కోర్ చేశాడు. మొత్తంగా ఆఫ్ఘనిస్తాన్ అన్ని విభాగాల్లో దారుణంగా విఫలమై, ఇన్నింగ్స? పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన జింబాబ్వే ఆటగాడు బెన్ కర్రన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

స్కోర్ వివరాలు..

జింబాబ్వే–359

ఆఫ్ఘనిస్తాన్–127 %ఆ 159

కాగా, ఏకైక టెస్ట్ మ్యాచ్, మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం? ఆఫ్ఘనిస్తాన్ జట్టు జింబాబ్వేలో పర్యటిస్తుంది. టెస్ట్ మ్యాచ్ అనంతరం హరారే వేదికగా మూడు టీ20లు (అక్టోబర్ 29, 21, నవంబర్ 2) జరుగనున్నాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.